యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం


ఆత్మకూరు: యోగా చేస్తున్న ఎంపీడీఓ తదితరులు


భీమదేవరపల్లి: ఎస్‌ఆర్‌కే పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు

ఆత్మకూరు: మండలంలోని తిరుమలగిరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యువకులు, విద్యార్థులు యోగా చేశారు. అలాగే ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. స్వయంసేవక్‌లు యోగాసానాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ చేతన్ కుమార్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ మనోహర్, కేజీబీవీ ఎస్‌ఓ వాసవి, విజయ్, శంకర్‌జీ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట: యోగా ప్రతి మనిషి జీవన విధానానికి అత్యంత అవసరమని సర్పంచ్ ఆకుతోట రాజేష్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నేరేడుపల్లి గ్రామంలో గల ఆయుర్వేదిక్ ఆస్పత్రి ఆవరణలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల, పంచాయతీకార్యదర్శి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ముల్కనూర్ ఎస్‌ఆర్‌కే పాఠశాలతో పాటు ఎల్కతుర్తి ఆల్ఫీట్యూడ్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగా ఆసనాల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ ప్రతీరోజు యోగ చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు వక్రాసనం, అర్ధచక్రాసనం, అర్ధుత్నానాసనం, వజ్రాసనం, శశాంకాసనం, చత్రాత్రియోగాసనం, శవాసనం, మకరాసనం, ప్రాణాయామం, పద్మాసనం వంటి ఆసనాలను ప్రదర్శించారు. మానసిక ప్రశంతకు యోగా ఎంతో దోహదపడుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరు యోగా చేయాలని సూచించారు. ఆసనాల వలన కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


శాయంపేట: యోగా చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం


పరకాల: ఆలయ ప్రధాన అర్చకుడిని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు


శాయంపేటలో ప్రత్యేక పూజలు చేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీలు

పరకాల: దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వరస్వామి దేవస్థానంలో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి సంపత్‌కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతలను, అర్చకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత, మార్కెట్ కమిటీ చైర్మన్ సారంగపాణి, దేవస్థానం చైర్మన్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్‌చైర్మన్ విజయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

శాయంపేట : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని గట్లకనిపర్తి గ్రామంలో బుధవారం ఆధ్యాతిక దినోత్సవ వేడుకలను స్థానిక సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివాలయ పూజారి గూడ వాసుదేవమూర్తి, ఆంజనేయస్వామి ఆలయ పూజారి రాఘవేంద్ర శర్మ, బోగేశ్వర ఆలయ పూజారి మధుసుధన్‌లు స్వామివారికి అర్చనలు, అభిషేకాలు గోపూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రజిని, పంచాయతీకార్యదర్శి నాగశ్రీ, టీ చైర్మన్ అశోక్‌కుమార్, సంతోష్‌బాబు, రాజావీరాచారి రమేష్, పూర్ణచారీ, కర్నాకర్, సంపత్, భజన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ఐనవోలులో..

ఐనవోలు: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని మల్లికార్జునస్వామి, కక్కిరాలపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో బుధవారం అధ్యాత్మికోత్సవం ఘనంగా నిర్వహించారు. మల్లికార్జునస్వామి ఆలయంలో ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష్మీ గణపతి, నవగ్రహ శాంతి హోమం, వేద పారాయణం, తులసి, జమ్మి, బిల్వ చెట్లు నాటడంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కక్కిరాలపల్లిలో లక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్‌కు పంచ సూక్తాలతో పంచామృతాభిషేకం నిర్వహించారు. ఎండోమెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మధుమతి, జెడ్పీవైస్ చైర్మన్ శ్రీరాములు, ఆలయ చైర్మన్ జయపాల్, ఆలయ మాజీ చైర్మన్ సంపత్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ అలీ, వైస్‌ఎంపీపీ మోహన్, ఎంపీటీసీ కల్పన, కక్కిరాలపల్లి సర్పంచ్ రమేష్, ఉత్సవ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, ఉప సర్పంచ్ సతీష్, అర్చకులు, వేదపండితులు, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఐనవోలులో పూర్ణాహుతిలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్, ఎంపీపీ

పేదలకు అండగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం



ఆత్మకూరు: రాష్ట్రంలోని పేదలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. హనుమకొండలోని తన నివాసంలో బుధవారం పరకాల, గీసుకొండ, దామెర మండలాలకు చెందిన నలుగురు లబ్ధిదారులకు రూ.98 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందించారు. నిరుపేదలు అనారోగ్యానికి గురైతే సీఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దామెర ఎంపీపీ కాగితాల శంకర్, జెడ్పీటీసీ కల్పన, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్‌కు నివాళి



ఆత్మకూరు: మండలంలోని అక్కంపేటలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు హంశాల్, కుమారస్వామి, దేవరాజు, చంద్రమౌళి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

చివరి దశకు ఎమ్మార్పీఎస్ పోరాటం

పరకాల: గత 29 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ చేస్తున్న పోరాటం అంతిమ దశకు చేరుకుందని ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి అన్నారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో జరిగిన ఎమ్మార్పీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ బిల్లు చట్టబద్ధత కల్పించేందుకు బీజేపీపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు చలో హైదరాబాద్‌ను చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల30వ తేదీన పరకాల పట్టణంలో నిర్వహించే సన్నాహాక సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరుకానున్నట్లు వెల్లడించారు. అన్ని మండలాల ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. మండల ఇన్‌చార్జ్ అనంత్, జిల్లా కన్వీనర్ సుకుమార్ పాల్గొన్నారు.

లార్డ్ వృద్ధాశ్రమంలో అన్నదానం

హసన్‌పర్తి: భీమారంలోని లార్డ్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని జక్కుల సమ్మయ్య, జక్కుల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఎర్రగట్టు దేవస్థాన మాజీ ధర్మకర్త జక్కుల రాధాకిషన్ వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత, మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, సురేందర్, తోట రమేష్, రవికుమార్, ఆశ్రమ నిర్వాహకుడు నరేష్ పాల్గొన్నారు.

బోర్డు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న జన్ను కుమారస్వామి

ఐనవోలు: ప్రభుత్వ భూమి అని రెవెన్యూ అధికారులు సైన్ బోర్డు ఏర్పాటు చేస్తే గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారని గ్రామపంచాయతీ పాలకవర్గం మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జన్ను కుమారస్వామి మాట్లాడుతూ 993 సర్వే నెంబర్‌లో 10 ఎకరాల 3 గుంటల ప్రభుత్వ భూమి ఉందన్నారు. అదే సర్వేనంబర్‌లో తహసీల్దార్ అనుమతితో సుమారు 15 గుంటల భూమిలో మొక్కలు నాటామన్నారు. 993 సర్వేనంబర్‌లోని పూర్తి భూమి ప్రభుత్వానిదని భూమిని కబ్జా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక రెవెన్యూ అధికారులు బోర్డును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అయితే బుధవారం ఆ ప్రదేశంలో ఎవరో సైన్‌బోర్డు తొలగించి మొక్కలు ధ్వసం చేసినట్లు పేర్కొన్నారు. సైన్‌బోర్డు తొలగించి, మొక్కలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తహసీల్దార్ రాజేశ్, ఎస్సై వెంకన్నకు సీ నోట్ పంపారు. దీనిపై ఎస్సై వివరణ కోరగా తహసీల్దార్ పంపిన రిక్వెజిషన్ క్లారిటీగా లేకపోవడంతో కేసు నమోదు చేయలేదన్నారు.

కబ్జాపై ఆరోపణలు సరికాదు

హసన్‌పర్తి: శ్యామల చెరువు శిఖం కబ్జా చేశారని తనపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరికునేది లేదని మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు హెచ్చరించారు. భీమారంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్యామల చెరువు శిఖం హద్దులు నిర్ధారించాలని తనే స్వయంగా కలెక్టర్, కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేసినట్లు గుర్తుచేశారు. చెరువు శిఖం భూములను మాజీ కార్పొరేటర్ కబ్జా చేసినట్లు బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ఆరోపణలను వెంకటేశ్వర్లు ఖండించారు. చెరువు శిఖం 30 ఎకరాలు, ఎఫ్‌టీఎల్ 37 ఎకరాలు ఉందని, శిఖం మాత్రం కబ్జా కాలేదన్నారు. కొండేటి శ్రీధర్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నుంచి పెన్షన్ల వరకు అవినీతి జరిగిందని ఆరోపించారు. సమావేశంలో దేవస్థాన చైర్మన్ చింతల లక్ష్మణ్, మాజీ చైర్మన్ ముచ్చ వెంకటస్వామి, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు రాయకంటి సురేష్, గాజుల గోవర్ధన్, దేవస్థాన మాజీ ధర్మకర్త సంగాల చిన్న, నాయకులు రమేష్, చింత రమేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జక్కుల వెంకటేశ్వర్లు

మౌలిక వసతులు కల్పించాలి

విద్యారణ్యపురి: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రగతిశీల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహారావు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆలువాల నరేష్ డిమాండ్ చేశారు. హనుమకొండలో డీఈఓ ఎండీ.అబ్దుల్‌హైకి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని సూచించారు. విద్యార్థులందరికి పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ అందించాలని కోరారు. అలాగే, ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని పేర్కొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలి

ఎల్కతుర్తి: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆరేపల్లి, గుంటూర్‌పల్లి గ్రామాల్లో పల్లెపల్లెకు ప్రవీణన్న, గడుప గడుపకు కాంగ్రెస్ అనే నినాధం కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం పర్యటించారు. గ్రామ కూడలి వద్ద పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. రైతులు పండిన ధాన్యంలో తరుగు పేరుతో బస్తాకు నాలుగు కిలోలు కోతలు విధించి రైతులను దోచుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఎవురులు, నిత్యవసర వస్తువుల ధరలు, చమురు ధరలు భారీగా పెంచి సామాన్య ప్రజల నడ్డివిరుస్తున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయమాటలతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రైతులకు రుణమాఫీ చేయకుండా ధరణి పోర్టల్‌ను ప్రవేశపెట్టి రైతులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇస్తామని చెప్పిన హామీ గాలికొదిలేశారని అన్నారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగభృతి, నిధులు, నియామకాల హామీ ఎమైందని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో తురుగు తీసి రైతుల పొట్టకొడుతున్నారని, కొనుగోళ్లు ముగిసి రోజులు గడుస్తున్నా రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయకపోవడం సిగ్గుచేటన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించిన వెంటనే కర్ణాటక ప్రభుత్వం అమలు చేస్తున్న తరహాలో సొంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం 5లక్షలు మంజూరు చేస్తామన్నారు. భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె సంతాజీ, ఎంపీటీసీ ఇంద్రసేనారెడ్డి, ముప్పు మహేందర్, సర్పంచ్ దాట్ల రాముడు, హింగె శ్రీకాంత్, బత్తిని రవీందర్, సంపత్, భాస్కర్, జోగిరెడ్డి, వెంకటేష్, రమేష్, శ్రీనివాస్, చంద్రయ్య, సుమన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి

నూతన క్వారీలకు అనుమతులు ఇవ్వొద్దు

శాయంపేట : క్వారీల్లో మెటీరీయల్ తీసేందుకు క్రష్షర్ యాజమానులు చేపడుతున్న బోర్ బ్లాస్టింగ్‌లతో పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని సీపీఐ మండల నాయకులు బత్తిని సదానందం అన్నారు. కొత్త క్వారీలకు అనుమతులు ఇవ్వొద్దని బుధవారం తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పెద్దకోడెపాక రెవెన్యూ శివారు పరిధిలోని సర్వే నెంబర్ 633/1లో 7.81 ఎకరాల్లో క్వారీ అనుమతుల కోసం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిర్వమించారని ఆరోపించారు. కేవలం 25 మందితో అభిప్రాయ సేకరణ సదస్సు నిర్వహించడం సరియైనది అన్నారు. కేజీబీవీ పాఠశాలకు సమీపంలో గుట్టలు ఉన్నాయని వీటిని బ్లాస్టింగ్ చేయడం వలన దుమ్ము, ధూళితో విద్యార్థులు అనారోగ్యాల బారిన పడుతున్నట్లు తెలిపారు. సర్వేనెంబర్ 633లో గత ఆరు నెలల నుండి నిరుపేదలు గుడిసెలు ఏర్పుచుకున్నారని, గుడిసె వాసుల అభిప్రాయ సేకరణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనుకారి అశోక్, క్రాంతి కుమార్, దేవయ్య, సుమన్, గుడిసె వాసులు తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలి


అమరవీరులకు నివాళులర్పిస్తున్న కోదండరాం

పరకాల: రాష్ట్రంలో జరుగుతున్న కల్వకుంట్ల కుటుంబ దోపిడి పాలనకు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని తెలంగాణ జన సమితి వ్యవస్థాకుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ బచావో కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం పరకాలకు చేరుకున్న ఆయన అమరధామంలో తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడీయాతో మాట్లాడారు. తొమ్మిదేండ్ల తెలంగాణ ప్రభుత్వ పాలనలో ఎమ్మెల్యేలు, మంత్రులు దోచుకునే వ్యవస్థ నెలకొందన్నారు. తెలంగాణ ప్రజల ఆస్తులను అమ్ముకొని కేసీఆర్ కుటుంబం బాగుపడుతుందే తప్పా రాష్ట్ర కష్టాలు మాత్రం తీరడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ దోపిడి పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మూడేళ్లలో తెలంగాణ ప్రగతి భవనం, సచివాలయ నిర్మాణం పూర్తి చేసిన సీఎం కేసీఆర్ తెలంగాణ అమరవీరుల స్మృతి భవనం నిర్మాణం చేపట్టకపోవడం సిగ్గుచేటున్నారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలకు కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చే విలువను ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు. ఏ లక్ష్యంతో ప్రత్యేక రాష్ట్రం సాదించుకున్నమో..అలాంటి లక్ష్యం వైపు వెళ్లకుండా తెలంగాణ ప్రభుత్వం దోపిడి విధానాలకు పాల్పడుతుందని మండిపడ్డారు. ప్రభుత్వ భూములను, ఆర్టీసీ ఆస్తులను అమ్ముకుంటూ కేసీఆర్ కుటుంబం దర్జాగా బతుకుతుందన్నారు. తెలంగాణ ఆర్టీసీని మెగా కృష్ణారెడ్డికి కట్టబెట్టేందుకు కేసీఆర్ కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. ఇలాంటి కుట్రలను తిప్పికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, మార్పు కోసం చేపట్టిన తమ యాత్రను విజయవంతంగా పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

శాయంపేట : రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలనను కొనసాగిస్తున్న సీఎం కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందని తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ బచావో యాత్రలో భాగంగా బుధవారం మండలంలోని గట్లకనిపర్తిలో ఆయన పర్యటించి మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఆగమైందన్నారు. కల్వకుంట్ల కుటుంబం చేతిలో తెలంగాణ బందీ అయ్యిందని విమర్శించారు. కేసీఆర్ దోచుకుని దాచుకుంటే, కూతురు లిక్కర్ స్కాంలు చేస్తూ వేలా కోట్లు అక్రమంగా సంపాదిస్తుందని, కుమారుడు డ్రగ్స్ మాఫీయాతో సంబంధాలు పెట్టుకుని వేల కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం ఇస్తామని నమ్మబలికిన కేసీఆర్ ఊరికో ఉద్యోగం ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు చేసిన కల్వకుంట్ల కుటుంబం ఇప్పుడు వాటిని తుంగలో తొక్కారని విర్శించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఎన్ని డబ్బులు ఇచ్చినా తీసుకోవాలని, కానీ ఓటు మాత్రం వారికి వేయవద్దని ప్రజలను కోరారు. కేసీఆర్ కుటుంబ పాలనను అంతం చేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వెంకట్‌నారాయణ, టీజేఎస్ రాష్ట్ర నాయకులు రాజేంద్రప్రసాద్, జావీఆద్, సుధాకర్, తిరుపతి, అర్జున్, శ్రీనివాస్, రమేష్, సత్యనారాయణ, రవీందర్, లక్ష్మారెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీధర్, వినయ్, ఆశప్ప, రాజీరెడ్డి, రాంచంద్రరావు, స్వామి, శ్రీను, రమేష్, బోడకుంటి సురేష్, రాజ కొమురయ్య, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమంలో జన్మదిన వేడుకలు



హన్మకొండ చౌరస్తా: హనుమకొండ కేయూ బైపాస్‌రోడ్డు రెడ్డికాలనీలోని అతిథి మనో వికాస కేంద్రంలో ముడిదే కృష్ణ - రచన దంపతుల కూతురు క్రితికవర్మ 4వ జన్మదిన వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన పండ్లు పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగ పిల్లలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు సుజాత, మద్ది రమేష్‌బాబు, రమాదేవి, రమణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా గౌస్‌పాషా



హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం సిద్ధాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ టీచర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎండీ.గౌస్‌పాషా.. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రాత్రి నగరంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖుల నుంచి ప్రశంస పత్రం అందుకున్నారు.

క్లుప్తంగా

ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా రమేష్



ఎల్కతుర్తి: భీమదేవరపల్లి ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షుడిగా రత్నగిరి గ్రామానికి చెందిన జాన రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో బుధవారం వివిధ పత్రికల్లో పనిచేసే విలేకరులు సమావేశమై ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా రమేష్‌ను ఎన్నుకున్నారు. తన నియామకానికి సహకరించిన ప్రెస్‌క్లబ్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతిభా పురస్కారాల అందజేత



ఎల్కతుర్తి: మండలంలోని 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని, విద్యార్థులకు ఆరెకుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు రాజు, జిల్లా అధ్యక్షుడు శివాజీలు బుధవారం సన్మానించారు. అనంతరం ప్రతిభ పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదవుకు పేదరికం అడ్డుకాదని, అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సంస్కారం అలవర్చుకొని తల్లిదండ్రులను గౌరవిస్తూ ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు సుధాకర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి రవీందర్, గ్రామశాఖ అధ్యక్షుడు రవి, ఫిరోజ్, కిషన్‌రావు, భిక్షపతి, రామచంద్రారావు, విద్యార్థులు, తల్లింద్రులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన బీఆర్‌ఎస్‌పార్టీ

ఆత్మకూరు: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం విస్మరించిందని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జీ గన్నోజు శ్రీనివాసాచారి అన్నారు. మండలంలోని అక్కంపేటలో బుధవారం గడపగడపకు గన్నోజు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులర్పించారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రేగుల సదన్న, గోనెల మధుకర్, రమణ, విజయపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేసిన అభివృద్ధి చూపించాలి

ఐనవోలు: మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే రమేష్ అనడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ విమర్శించారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి కానుందని, మండలంలో తహసీల్ కార్యాలయం, బీసీ సంక్షేమ పాఠశాల, పోలీస్‌స్టేషన్, భక్తులు నిర్మించిన మల్లికార్జునస్వామి ధర్మశాల ఏర్పాటు చేయడమేనా అభివృద్ధి అంటే అని ప్రశ్నించారు. మండల పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చిరంజీవి, అధికార ప్రతినిధి సునీల్, మైనారిటీ మండల అధ్యక్షుడు రహీం పాషా, నాయకులు బొల్లెపల్లి సంపత్, శ్రీనివాస్, రమేష్, భాస్కర్, వెంకన్న, రమేష్, శ్రీకాంత్, యాదగిరి, నర్సయ్య, యాకయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదినం

పరకాల: మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి జన్మదిన వేడుకలను పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి ఆధ్వర్యంలో స్థానిక సివిల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతి, జిల్లా కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలికి ఘన సన్మానం



పరకాల: పాఠశాల అభివృద్ధితో పాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు భైరి మాధవి ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం తోటి ఉపాధ్యాయులు, సిబ్బంది ఆమెకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఉద్యోగరిత్యా ఇంకా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యాసాగర్, శ్రీనివాస్, సదయ్య, సరళ, స్వామి, పద్మ, ధనలక్ష్మి, సారంగపాణి, నాగరాజు, శారద, జ్యోతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.